గౌరవనీయ న్యాయమూర్తి సి.వి.నాగార్జున రెడ్డిమరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.జి.శ్యామ్ ప్రసాద్

సి.యం.ఏ.నెంబరు.651/2016

తీర్పు:

(తీర్పు రాసి వెలువరించినవారు గౌరవనీయ న్యాయమూర్తి సి.వి.నాగార్జున రెడ్డి)

వివేకవంతుడైన వరంగల్ రెండో అదనపు జిల్లా జడ్జి 14-03-2016 న వెలువరించిన ఉమ్మడి ఉత్తర్వులలోని ఐ.ఏ.నెంబరు.137/2016 (ఓ.యస్.నెంబరు.134/2015) కు సంబంధించిన మేరకు సవాలు చేస్తూ ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీలు దాఖలైంది.

28-07-2015న వరంగల్ హన్మకొండ లోని కాకతీయకాలనీలో మునిసిపల్ నెం.3-1-133/1లోని 49.25 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న వాణిజ్య ప్రాంగణానికి సంబంధించి అప్పీలుదారు అమ్మకపు ఒప్పందం కుదుర్చు కున్నాడు. ఈ సందర్భంగా రిజిస్టరయిన విక్రయ దస్తావేజును అమలు పర్చడంలో ప్రతివాదులు ముందుకు రాకపోవడంతో అప్పీలుదారు పైన పేర్కొనబడిన దావాను షరతుల ప్రకారం అమ్మకపు ఒప్పంద పత్రం అమలు చేయాల్సిందిగా అభ్యర్ధిస్తూ దాఖలు చేశాడు.అయితే దావా పెండింగులో ఉండగా దావా షెడ్యూలు ఆస్తిని అన్య వ్యక్తుల (థర్డ్ పార్టీ)కు అద్దెకివ్వడం గాని, అన్యాక్రాంతం చేయడం గాని చేయకుండా ప్రతివాదులను నిరోధిస్తూ ఉత్తర్వులను జారీ చేయాల్సిందిగా అభ్యర్ధిస్తూ అతను పైన పేర్కొన్న మధ్యంతర పిటిషన్ కూడా దాఖలు చేశాడు.ప్రతివాదులు దిగువ కోర్టులో కౌంటర్ అఫిడవిట్టు దాఖలు చేశారు. దావా షెడ్యూలు ఆస్తికి తను కిరాయిదారునంటూ అప్పీలుదారు పేర్కొన్నదాన్ని అందులో ఖండించారు.తన అభ్యర్థనకు మద్దతుగా, అప్పీలుదారు ఎటువంటి మౌఖిక సాక్ష్యం సమర్పించ లేదు.

అతను ఎగ్జిబిట్లు పి–1 నుండి పి–7 వరకు దాఖలు చేశాడు. ప్రతివాదులు ఎగ్జిబిట్లు ఆర్–1 నుంచి ఆర్–4 వరకు దాఖలు చేశారు.లిఖిత సాక్ష్యం పరిశీలించిన మీదట, దిగువ కోర్టు , అప్పీలుదారు దావా షెడ్యూలు ఆస్తిని తన స్వాధీనంలో కలిగి లేదని వ్యాఖ్య చేస్తూ పైన ఉదహరించిన ఐ.ఏ ను కొట్టివేసింది.

ఎగ్జిబిట్స్ పి.1 నుంచి పి.7 లోని స్వభావాన్ని గనక పరిశీలించినట్లయితే ఇవేవీ కూడా దావా షెడ్యూలు ఆస్తి అప్పీలుదారు స్వాధీనంలో ఉన్నట్లు కనబరచటం లేదు. అమ్మకం ఒప్పంద పత్రంలోని విషయాలు సైతం దావా షెడ్యూలు ఆస్తి స్వాధీనంలో కలిగి ఉన్నట్టుగా ఆరోపిత అప్పీలుదారుని స్థితిని ప్రతిబింబించడం లేదు.

పైన తెలిపిన వాస్తవాల దృష్ట్యా, అప్పీలుదారు దావా షెడ్యూలు ఆస్తిని తన స్వాధీనంలో కలిగిలేదని, అందువల్ల అతని కోరిక మేరకు మధ్యంతర ఉపశమనము పొందేందుకు అతను అర్హుడు కాడన్న కింది కోర్టు నిర్ణయం సహేతుకమే.

పై వాస్తవాల దృష్ట్యా, 2015 యొక్క ఓఎస్ నెం. 134 / 2016 యొక్క ఐఏ నెం. 137 ను కొట్టివేసినంతవరకు దిగువ కోర్టు ఉత్తర్వులలో జోక్యం చేసుకోవడానికి మాకు ఎటువంటి కారణం లేదు.

4. సివిల్ మిస్లేనియస్ అప్పీలు, తదనుసారం కొట్టివేయడమైనది

సివిల్ మిస్సెనియస్ అప్పీల్ కొట్టివేయడానికి కొనసాగింపుగా, ఇతర పిటిషన్లు, పెండింగ్లో ఉంటే, అవి ఫలించనివిగా నిలుస్తాయి.

(సి.వి. నాగార్జున రెడ్డి, న్యాయమూర్తి)

(జి. శ్యామ్ ప్రసాద్, న్యాయమూర్తి)

తేదీ. 17 ఆగస్టు, 2016